# పేదలకు వరం.. చంద్రన్న బీమా పథకం

## ఎమ్మెల్సీ కావలి ప్రతిభాభారతి

**రాజాం, న్యూస్‌టుడే:** చంద్రన్న బీమా పథకం పేదలకు వరమని ఎమ్మెల్సీ కావలి ప్రతిభాభారతి అన్నారు. సహజ మరణానికి కూడా రూ.30వేలు బీమా ద్వారా అందుతుందని, ఇది కుటుంబ సభ్యులకు ఆసరాగా నిలుస్తుందని చెప్పారు. స్థానిక క్యాంపు కార్యాలయంలో బుధవారం చంద్రన్నబీమా పథకం తక్షణ సాయాన్ని ఆమె చేతుల మీదుగా పంపిణీ చేశారు. జీసీ పల్లికి చెంఇన పొన్నాడ రామకృష్ణ, బట్న ఉత్తరమ్మ, అంతకాపల్లికి చెందిన మజ్జి యుగంధర్‌లు ఇటీవల సహజంగానే మరణించారు. ఒక్కో కుటుంబానికి రూ.30వేలు మంజూరైంది. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రపంచంలోనే ఇలాంటి పథకం లేదని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రత్యేకంగా దీన్ని రాష్ట్రంలో అమలు చేస్తున్నట్లు చెప్పారు. ఇందులో రాజాం ప్రభుత్వాసుపత్రి అభివృద్ధి కమిటీ ఛైర్మన్ కావలి గ్రీష్మప్రసాద్, పీఏసీఎస్ డైరెక్టర్ దుప్పలపూడి శ్రీనివాసరావు, వెలుగు ఏసీ సీతారామయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ...ల ఫుట్‌బాల్ పోటీలకు జీఎమ్మార్ఐటీ విద్యార్థులు

విశ్వవిద్యాలయాల ఫుట్ బాల్ పోటీలకు స్థానిక జీఎమ్మార్
...ు జ్ఞానదీప్, బి.విజయరాజ్, డీబీ సునీల్, బి.విజయ్‌లు ఎంపి